# Government City College (Autonomous) Hyderabad-500002

**(Affiliated to Osmania University)**
**Accredited with B++ Grade by NAAC**
https://gdcts.cgg.gov.in/charminar.edu


## Department of Telugu

## Vruksha Vedam

**(Webinar on Environmental Consciousness)**

**29.01.2021**

**Objective:**

**Sustainable Development Goal-13:** Protect, restore and promote sustainable use of terrestrial ecosystems, sustainably manage forests, combat desertification, and halt and reverse land degradation and halt biodiversity loss.

"The generation that destroys the environment is not the generation that pays the price. Until you dig a hole, you plant a tree, you water it and make it survive and you haven't done a thing. You are just talking"

With the objective to create awareness and make the students understand the ways to conserve environment, Dept. of Telugu has organized a webinar on the inauguration of 'Vrukshavedam', a collection of shlokas from sacred Indian texts that inspire us to conserve mother nature and protect our environment on 29th January. The webinar was presided over by the Principal, Dr. V. Vijayalakshmi. Sri Joginipalli Santosh Kumar, MP, Rajya Sabha, was the Chief Guest Sri. Deshapati Srinivas and Padmashri Vanajeevi Ramaiah, Renowned environmentalist as distinguished guests. Dr. G. Yadagiri, Dr. Rajender Singh, Joint Directors and Dr. Ghan Shyam Academic Guidance Officer participated as special invitees in the webinar. Smt. Avadhanam Sujatha, HoD, Smt.N.Anantha Lakshmi, Smt. B. Catherina, Dr. P. Kamala Sudharani participated in this meeting. Dr. J. Neeraja, Dr. Koyi Koteswara Rao, faculty members of Department of Telugu has coordinated the meeting.

**Webinar Proceedings**

Chief Guest Mr. Joginipalli Santosh Kumar said that everyone should plant three saplings on their birthday and take care of them like babies. Santhosh Kumar explained that he is organizing the Green India Challenge program in the spirit of greenness, and that Haritaharam and Green India Challenge programs have given a new impetus to India's environmental movement.

Renowned poet Despathi Srinivas, who participated as a special guest in this program, said that the dedication and sincerity can be learned from Vanajeevi Ramaiah, and the government also recognized the fact that he was providing greenery by planting saplings and honored him with the Padma Shri. He said that the book Vrikshavedam was published with the intention of establishing a philosophical base for the environmental movement.

Padmashri Vanajeevi Ramaiah, said that the importance of trees should be taught to the students from childhood through games. Faculty members are advised

to teach the students love for plants. More than 400 students participated in the webinar.

On this occasion, a state level poetry writing competition was organized. A huge response has come from the students of all government degree colleges. Three best poems were awarded and the same were published in literary pages of the newspapers.

Srinidhi (Government City College, Hyderabad), Shyamala (Government Degree College, Manchiryala), Dasari Haimavathi (Government Women's Degree College, Karimnagar) got the first, second and third prizes, while Ravi Shankar, Anjali and Swathi got consolation prizes. The students expressed their happiness and said that the program was very inspiring.

# Government City College (Autonomous)
# Hyderabad-500002

**(Affiliated to Osmania University)**
**Accredited with B++ Grade by NAAC**
**https://gdcts.cgg.gov.in/charminar.edu**

## తెలుగు శాఖ

## 'వృక్ష వేదం'

### పుస్తక పరిచయ సభ -29.01.2021

"The generation that destroys the environment is not the generation that pays the price. Until you dig a hole, you plant a tree, you water it and make it survive and you haven't done a thing. You are just talking.

విద్యార్థినీ విద్యార్థుల్లో పర్యావరణ స్పృహను, సృజనాత్మక ప్రతిభను పెంపొందింపజేయాలనే సంకల్పంతో ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు శాఖ, పర్యావరణ సాహిత్యాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలనే సంకల్పంతో 'వృక్షవేదం' పుస్తక పరిచయ సభను, పర్యావరణ పరిరక్షణ పునరంకిత సభను, ఇదే సందర్భంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు కవితా రచన పోటీ నిర్వహించింది తెలుగు శాఖ.

జూమ్ వేదిక ద్వారా జనవరి 29వ తేదీ ఉ.9.30 గం. కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశం మధ్యాహ్నం 1.00 గం. వరకు సాగిన ఈ సభలో ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు శ్రీ జోగినిపల్లి సంతోష్ కుమార్ గారు పాల్గొన్నారు. ఈ సభలో విశిష్ట అతిథిగా ప్రముఖ కవి, గాయకులు, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారి శ్రీ దేశపతి శ్రీనివాస్, ఆత్మీయ అతిథులుగా కళాశాల విద్యాశాఖ సంయుక్త సంచాలకులు డా.జి.యాదగిరి, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు డా.రాజేందర్ సింగ్, అకడమిక్ గైడెన్స్ అధికారి డా.ఘన్ శ్యామ్ పాల్గొన్నారు. ప్రముఖ పర్యావరణవేత్త, పద్మశ్రీ వనజీవి రామయ్య, ప్రముఖ విమర్శకులు ఎం.నారాయణ శర్మ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. తెలుగు శాఖ అధ్యక్షులు శ్రీమతి అవధానం సుజాత, శ్రీమతి ఎన్.అనంత లక్ష్మి, శ్రీమతి బి.కేతరీన, డా.పి.కమల సుధారాణి పాల్గొన్న ఈ సభను తెలుగు శాఖ సహాయ ఆచార్యులు డా.జె.నీరజ, డా.కోయి కోటేశ్వర రావు సమన్వయం చేశారు.

ముఖ్యఅతిథి శ్రీ జోగినిపల్లి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పుట్టిన రోజునాడు విధిగా మూడుమొక్కలు నాటి, వాటిని కన్నబిడ్డల్లా సంరక్షించాలని అన్నారు. హరితహారం స్ఫూర్తితో తాను గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని, భారతదేశ పర్యావరణ ఉద్యమానికి

హరితహారం, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమాలు సరికొత్త ఉత్తేజాన్ని అందించాయని సంతోష్ కుమార్ గారు వివరించారు.

ఈ కార్యక్రమంలో విశిష్టఅతిథిగా పాల్గొన్న ప్రముఖకవి, ప్రజాగాయకులు దేశపతి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ కార్యదీక్ష, చిత్తశుద్ధిని వనజీవి రామయ్య గారినుంచి గ్రహించవచ్చని, అలా ఆయన మొక్కలు నాటుకుంటూ తన వంతు పచ్చదనాన్ని అందిస్తున్న విషయం ప్రభుత్వం సైతం గుర్తించి పద్మశ్రీతో గౌరవించిందని అన్నారు. వృక్షవేదం పుస్తకాన్ని పర్యావరణ ఉద్యమానికి ఒక తాత్త్వికభూమికను ఏర్పరచాలనే ఉద్దేశంతోనే ప్రచురించినట్లు తెలిపారు.

ఈ సభలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న పద్మశ్రీ వనజీవి రామయ్య మాట్లాడుతూ ఆటపాటల ద్వారా చెట్ల ప్రాముఖ్యతను బాల్యదశ నుండే విద్యార్థులకు ప్రబోధించాలని సూచించారు. పిల్లలకు చిన్నతనం నుండే మట్టిలో మాణిక్యమున్నదని, పుడమిలో పండు ఉన్నదని చెప్తూ నీటిలోని చేపకు గాలం వేసినట్లు, పుడమిలోనే పండుకు మొక్క అనే గాలం వేయాలంటూ మొక్కల పట్ల ప్రేమను, చెట్ల సంరక్షణ బాధ్యతను నేర్పాలని సూచించారు.

వృక్షవేదం పుస్తక పరిచయ సభ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన కవితా రచన పోటీకి విద్యార్థుల నుండి అనూహ్య స్పందన లభించింది. ఈ కవితలలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేయటానికి న్యాయనిర్ణేతలుగా తెలంగాణ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ అసోసియేట్ ప్రొఫెసర్ డా.వి.త్రివేణి, ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖ సహాయ ఆచార్యులు డా.ఎస్.రఘు వ్యవహరించారు. ఈ పోటీలలో శ్రీనిధి (ప్రభుత్వ సిటీ కళాశాల, హైదరాబాద్), శ్యామల (ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంచిర్యాల), దాసరి హైమావతి (ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, కరీంనగర్) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందగా, రవిశంకర్, అంజలి, స్వాతి ప్రోత్సాహక బహుమతులు పొందారు. ఈ కార్యక్రమం తమకు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు విద్యార్థులు.